
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 3 అక్టోబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




ఎన్ఐఏ సోదాలు



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :పౌరహక్కుల సంఘం నేతల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. మద్రాసు నుంచి వచ్చిన ప్రత్యేక సిబ్బంది సోమవారం నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో నేతల ఇళ్లను చుట్టుముట్టారు.నెల్లూరు నగరంలోని ఉస్మాన్ సాహెబ్‌పేటలోని తెల్లవారుజామున ఎపిసిఎల్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు నివాసంలో సోదాలు నిర్వహించారు. రెండు దశాబ్దాల నుంచి ఆయన ఉద్యమంలో పనిచేస్తున్నారు. ఈ దాడులతో ఒకసారి నగరం ఉలిక్కిపడింది. పత్తేకాన్‌పేట రైతు బజార్ ప్రాంతంలోని చైతన్య మహిళా సంఘం నేతలు అన్నపూర్ణమ్మ, అనుష నివాసాల్లోనూ సోదాలు నిర్వహించారు. వీరు హైదరాబాద్‌లో ఉంటున్నారు. అనేక ప్రాంతాల్లో ఎన్ఐఏ బృందాలు జల్లెడపట్టారు. కొన్ని ఎన్ఐఏ దాడులను నిరసిస్తూ పౌరహక్కుల సంఘం నేతలు ప్రముఖ న్యాయవాది అబ్బయ్‌రెడ్డి నిరసన తెలిపారు.

రామాయపట్నం పోర్టును కేంద్రం నిర్మించాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు - సిపిఎం పాదయాత్రలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లూరు

నెల్లూరు జిల్లాలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం 11 రోజులుగా కొనసాగుతున్న సిపిఎం పాదయాత్రలు సోమవారం జిల్లాలోని గుడ్లూరు మండలం, చేవూరులో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రారంభించారు. తొలుత రామాయపట్నం పోర్టును సిపిఎం బృందం సందర్శించింది. అక్కడ జరుగుతోన్న పనులను పరిశీలించారు. అనంతరం చేవూరు గ్రామంలో సిపిఎం కార్యదర్శి నూతలపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్వాసితులకి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి స్థానికులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సుమారు 75శాతం ఉద్యోగాలు స్థానికులకే తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. పోర్టుకి అనుబంధంగా నిర్మించాలనుకుంటున్న పరిశ్రమలకి ఉన్న భూములు సరిపోతాయని, వాటి పేరుతో చేవూరుకు చెందిన రైతుల దగ్గర భూములు లాక్కోవాలని చేసిన ప్రయత్నాలన్నీ అడ్డుకుంటామన్నారు. చేవూరు రైతులకు అవగాహన కల్పించడంతో రాజకీయాలకి అతీతంగా చేవూరు గ్రామస్తులందరూ సమైక్యంగా నిలబడి భూములు ఇవ్వకుండా నిరాకరించడంతో పోర్టు నిర్వాహకులు ఆటలు సాగలేదన్నారు. తీరంలో నిర్మిస్తున్న ఓడరేవులకి ప్రజాధనం వేల కోట్లు ఖర్చు చేసి పోర్టు నిర్మాణం పూర్తయ్యాక ఆదానికి అప్పగించడానికి పాలకవర్గాలు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. భారతదేశంలో నిర్మించిన పోర్టులన్నీ ఆదానీ, అంబానీకి ధారా దత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపై ప్రజల్లో వ్యతిరేకత బిల్లు వెతుకుతుందన్నారు. విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం 1966లో ప్రజలు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదాలు కేంద్రాన్ని కదిలించడంతో భూములు కోల్పోయిన రైతులు కార్మికులు, కర్షకులు కొంతవరకు తమ హక్కులు సాధించుకున్నారన్నారు. ఇంకను ఎనిమిది వేల కుటుంబాల వారికి పరిహారంతోపాటు ఉద్యోగ కల్పన చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోర్టులో ప్రయివేటు పరం చేయడంతో కార్పొరేట్ సంస్థలకి సంపన్నులకి ప్రయోజనం చేకూరుతుందన్నారు. లక్షల కోట్ల ఆదాయం పొందేందుకు పెట్టుబడిదారులకి మార్గం సుగమం అవుతుందన్నారు. పోర్టులు ప్రయివేటుపరం చేయరాదని సిపిఎం నాయకులు ప్రజల తరఫున అలుపెరగని పోరాటాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో పాలకవర్గాలు రైతులని దగా చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతులకు ఇష్టం ఉన్న లేకపోయినా అధికారుల ద్వారా రైతులు చేత సంతకాలు పెట్టించుకుని రైతులే భూములు స్వచ్ఛందంగా ఇచ్చారనే ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని వివరించారు. ప్రాథమిక హక్కులు సాధనకు రాజ్యాంగంలో పొందుపరచారన్నారు. ప్రభుత్వం బలవంతంగా భూములు లాక్కుంటే రైతులు పోరాటాలు చేస్తారన్నారు. రామాయపట్నం పోర్టు నిర్మాణం వలన భూములు కోల్పోయిన నిర్వాసితులు హక్కుల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కమిటీ ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. పోర్టు సమీపంలో చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలందరికీ విద్యుత్తు నీరు, గృహవసతి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రామాయపట్నం పోర్టును కేంద్రమే నిర్మించాలన్నారు. నిరుపేద కుటుంబాల వారికి దళితులకి భూములు పంపిణీ చేయడంలో పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో అప్పడే పాలకవర్గాలు చేసిన కృషి ఎవరు మరవలేరన్నారు. ఆదాని, అంబానీ, బిర్లా కార్పొరేట్లకు రాయితీల పేరుతో లక్షల కోట్లు ధారాదత్తం చేయడంలోనే మోడీ సర్కారు నిమగ్నమై ఉందన్నారు. రాజకీయ కక్షతోనే మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టారన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడి ఉంటే విచారణ జరిపి తగిన చర్య తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కోత విధించిన కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందన్నారు. కనీసం 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజువారి కూలీ 600 రూపాయలు చెల్లించాలన్నారు. కందుకూరు నియోజకవర్గ పరిధిలో వర్షాలు లేక పంటలు పండక కరువు కరాళ నత్యం చేస్తుందన్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, తుళ్లూరుగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు, గోనె దయాకర్, ఎస్‌కె మస్తాన్‌బీ, ఎస్.కె రెహనా బేగం, పసుపులేటి పెంచలయ్య, గౌస్‌బాషా, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేణు, గండవరపు శేషయ్య, నాయకులు ముప్పరాజు కోటయ్య, తాళ్లూరు మాల్యాద్రి, మూలం ప్రసాద్, సూర్యనారాయణ, ఇరువురి బ్రహ్మయ్య, కత్తి పద్మ, ఎస్.కె షంషాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ కె సుల్తాన్, జి.వెంకటేశ్వర్లు, జివిబి కుమార్, మద్దిశెట్టి జాలయ్య, దామ కష్ణయ్య, సుంకర విజయలక్ష్మి, కొట్టే వెంకయ్య, జి స్టాలిన్ పాల్గొన్నారు.


పాదయాత్రను ప్రారంభిస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు


ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపి, ఎంఎల్ఎ

ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. సోమవారం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డితో కలిసి ఆయన మండలంలోని మొగిలిచర్లలో పర్యటించారు.వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్మించిన ఆర్ఒ ప్లాంట్‌ను ఎంపి, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలన్నారు.ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించిందన్నారు.ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి మొగిలిచర్ల గ్రామంలో విపిఆర్ ట్రస్టు ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాట్లు చేయడం ద్వారా గ్రామస్తులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య తొలగిపోతుందన్నారు. నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఎంపిపి పెన్నా కృష్ణయ్య,గ్రామ సర్పంచ్ కొలికి లక్ష్మి నరసింహ్మం,వైసిపి మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, వైసిపి నాయకులు కొలికి కొండలరావు, మలిరెడ్డి నరసింహారెడ్డి,పల్లాల మాలకొండారెడ్డి ఉన్నారు.

దత్తాత్రేయస్వామి ఆలయంలో

ఎంపి, ఎంఎల్‌ఎ పూజలు

ప్రజాశక్తి - లింగసముద్రం : మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయాన్ని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ మానుగుంట మహీధరరెడ్డి సోమవారం సందర్శించారు. వారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి చరిత్రను ఆలయ దర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ వారికి వివరించారు. తొలుత ఆలయ ధర్మకర్త,అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు.



కమ్యూనిస్టులను కొనేవారు పుట్టలేదు..

'సజ్జల' క్షమాపణ చెప్పాలి - రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే కమ్యూనిస్టులను కొనే వారు ఇప్పటి వరకు పుట్టలేదని, ఇక పుట్టరని నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, వైసిపి మధ్య రాజకీయ విభేదాలున్నాయని, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. నీతి, నిజాయతీ పరులైన కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమ్యూనిస్టులకు క్షమాపణలు చెప్పాలన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమ్యూ నిస్టులు అమ్ముడుకు పోయారని, విమర్శ:లు చేస్తున్నారని, ప్రజలు దీనిని సహించరన్నారు. కమ్యూనిస్టులు , సిద్ధాంతాలు, త్యాగాలు, నిబద్ధతకు కమ్యూనిస్టులు కట్టుబడి పనిచేస్తున్నా రన్నారు. ప్రపంచ వ్యాపితంగా ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూ నిస్టులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడాన్ని తాను తీవ్రంగా విమర్శిస్తామని తెలిపారు.


ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -వెంకటాచలం

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసాధారణ నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం పాలిచర్లపాడు గ్రామంలో సచివాలయ భవన నిర్మాణం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, సిసి రోడ్లు, డ్రెయిన్లు, మొదలైన రూ. 1.30 కోట్ల విలువైన అభివద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటుతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు బాటలు వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి మంత్రి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, ఎంపిడిఒ రమేష్, ఎంపిపి కవిత, సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైసిపి ఉపాధ్యక్షుడు మండల వెంకటశేషయ్య, ఉప ఎంపిపి కోదండ రామిరెడ్డి, రాచాల రవికుమార్ యాదవ్, మండల కన్వీనర్ మోహన్ నాయుడు సర్పంచులు కడివేటి శివ, అక్బర్ బాషా, అడపాల ఏడుకొండలు ఉన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

'కోటారెడ్డి' ఆస్పత్రిలో

కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో కీళ్ల మార్పిడి ఆపరేషన్లను తక్కువ ఖర్చుతో చేస్తున్నట్లు డాక్టర్ సాకేత్ చెప్పారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సాకేత్ మాట్లాడారు. కందుకూరు పట్టణం, బలరామయ్య తోటలో నివాస ముంటున్న అత్తింటి మల్లి కార్జునరావు అనే వ్యక్తికి రెండు మోకాళ్లు ఒకేసారి ఆపరేషన్ చేశారన్నారు. పెద్ద ఆస్పత్రులలో ఒక కాలికి ఆపరేషన్ చేస్తే సుమారు 1,60,000 ఖర్చు అవుతుందన్నారు.ఆ ఖర్చుకు రెండు కాళ్ళకి తమ ఆస్పత్రిలో ఆపరేషన్ చేస్తున్నట్లు చెప్పారు. మోకాళ్ళ నొప్పులకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు తమ ఆస్పత్రిలో ఉన్నాయని సాకేత్ చెప్పారు. మోకాళ్ళ ఆపరేషన్లకు సంబం ధించి ఉపయోగించే మెటీరియల్ నాణ్యమైనది ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. యాక్సిడెంట్ కేసులు తోపాటు ఇతర ఆర్థోపెడిక్ సర్జరీలను ఆరోగ్యశ్రీ ద్వారా ఇక్కడ చేస్తున్నట్లు తెలిపారు. కీళ్ళ మార్పిడికి సంబంధించిన ఆపరేషన్ ఈ హెచ్ ఎస్ లో ఫ్రీ అప్ కాస్ట్ చేస్తున్నామన్నారు. ఆర్థోపెడిక్ డాక్టర్ భార్గవ రామ్ సర్జరీలకు సంబంధించిన వివరాలను విలేకర్లకు వివరించాడు. ఆపరేషన్ చేయించుకున్న మల్లికార్జున వివరాలు వెల్లడించారు.


విలేకర్లతో మాట్లాడుతున్న డాక్టర్ సాకేత్

చరిత్రకారులను మరువద్దు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ :గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం జీవితాంతం కషి చేసిన గాంధీని ఎప్పటికీ భారతవని మర్చిపోదని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నెల్లూరు బి.వి.నగర్ లోని ట్రస్టు కార్యాలయం నందు జాతిపిత మహాత్మ గాంధీ 154 గాంధీ జయంతి- మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య, ట్రస్టు సెక్రటరి కె.మురళీ మోహన్ రాజు, కె.భరత్ కుమార్ రాజు, ట్రస్టు సభ్యులు రాజా రెడ్డి, ప్రభాకర్ రావు, కె.ఈశ్వరస్వామి, వెంకట్ రెడ్డి, బి.కష్ణ పాల్గొన్నారు.

జిల్లా వ్యాపితంగా టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ సోమవారం జిల్లా వ్యాపితంగా టిడిపి నేతలు "సత్యమేవజయతే" దీక్షలు చేపట్టారు. ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవం గ్రామం సెంటర్ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దీక్షలకు అధ్యక్షత వహించారు. నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటాలకు పూల మాలలు వేసి, అనంతరం రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. ముఖ్యఅతిథిలుగా మాజీ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ ,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ,పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్. దీక్షలో పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఖరిని సీపీఎం, సీపీఐ, జనసేన, బీజేపీ తో సహా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఖండిస్తూ నియం తను గద్దె దింపాలని ప్రజలకు పిలుపు ఇస్తున్నాయన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు :చంద్రబాబునాయుడు నిర్దోషిగా జైలు నుంచి విడుదల అయ్యేవరకు, మహాత్మా గాంధీ చూపిన బాటలో శాంతియుతంగానే నిరసనలు కొనసాగిస్తామని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా, నారా భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా, కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ముందుగా ఆయన చిత్రపటానికి నాగేశ్వరరావు పూల మాలవేసి నివాళులర్పించారు. నియోజవర్గంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలకు తరలివచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షలు కొనసాగాయి. దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని చంద్రబాబు నాయుడు కొనసాగిస్తే, నిధులన్నీ దారి మళ్ళించి పంచాయతీ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశాడని విమర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, కంద్రా మాల్యాద్రి, చెరువుపల్లి మాల్యాద్రి, పలువురు మహిళా నేతలు దీక్షా శిబిరంలో మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు కంద్రా మాల్యాద్రి, ఘట్టమనేని చెంచురామయ్య, చెరువుపల్లి మాల్యాద్రి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, కల్లూరి వెంకటేశ్వర్లు, వడ్డెళ్ల రవిచంద్ర, ముచ్చు వేణు, పులి నాగరాజు ఉన్నారు.

పొదలకూరు :మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ " సత్యమేవ జయతే " కార్యక్రమానికి మద్దతుగా పొదలకూరు టిడిపి మండల నాయకులు నల్ల చొక్కాలతో వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. రాజమండ్రి జైలు నుంచి చంద్రబాబు బయటకు వచ్చే వరకు నల్ల చొక్కాలతోనే వుంటామని, రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని వైసిపి ప్రభుత్వం అపహాస్యం చేస్తుందంటూ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు టి. మస్తాన్ బాబు, బి. మల్లికార్జున్ నాయుడు, కోడూరు.పెంచల భాస్కర్ రెడ్డి,అక్కెంసుధాకర్ రెడ్డి మాట్లాడారు. తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి జైల్లో నిర్బంధించడం సిగ్గుచేటన్నారు. టిడిపి నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, షేక్ జమీర్ భాష, పులిపాటి వెంకటరత్నం నాయుడు, వెంకట్ రెడ్డి, సుబ్బానాయుడు, నారపు నాయుడు, బోగోలు భాస్కర్ రెడ్డి, పల్లారపు కష్ణ యాదవ్, దేవినేని శరత్, కలగట్ల సందీప్, మల్లినేని వెంకటేష్, గంటా మల్లికార్జున యాదవ్, అలుపూరు శ్రీనివాసులు, చిన్న, ఆదాల మురళి, సాదం గిరీష్, ఆశీర్వాదం, ప్రభాకర్ రెడ్డి, సురేష్ యాదవ్, పెంచల్ నాయుడు, రమేష్ నాయుడు, బ్రహ్మదేవి చంద్రశేఖర్, కొమ్మి చిరంజీవి నాయుడు, గాలి శ్రీనివాసులు ఉన్నారు.

నెల్లూరు : నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ ఢిల్లీలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో జిల్లా టిడిపి నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సోమవారం సత్యాగ్రహ దీక్షలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో పాటు నివాళులర్పించి అనంతరం దీక్షలో కూర్చున్నారు.


మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

6న 'చలో విజయవాడ'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఛలో విజయ వాడ ధర్నాకార్యక్రమంలో ఆటో, మోటార్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. తోటపల్లిగూడూరు మండలం నరుకూరులో అయన మాట్లాడుతూ ఆటో, మోటార్ కార్మికుల ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6వ తేదీన ఛలో విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు రాజా తెలిపారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా బాధ్యులు కె సురేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుధాకర్, రాధయ్య, పరుశురామయ్య, వెంకట శేషయ్య, గోపి, శివ, సిఐటియు నాయకులు ఓ వెంకయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజా

రాష్ట్రంలో నియంత పాలన :పొంగూరు

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలన బ్రిటీ సార్లను తలపిస్తుందని.. చివరికి మాట్లాడే స్వేచ్ఛను కూడా హరిస్తూ నియంత పాలన సాగిస్తుందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లా టిడిపి కార్యాలయంలో చంద్రబాబు నాయుడుకి మద్దతుగా సత్యాగ్రహ దీక్ష చేస్తున్న నేతలకు సోమవారం నిమ్మరసం ఇచ్చి ఆయన విరిమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గంలో టిడిపి నేతలంతా చంద్రబాబుకి మద్దతుగా దీక్షలు చేశారన్నారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని మాట్లాడే స్వేచ్ఛ కూడా హరిస్తుందన్నారు.

నేడు సిపిఎం బహిరంగ సభ

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రలు చేస్తున్నట్లు సిపిఎం కార్యదర్శి ఎస్ఎ గౌస్ తెలిపారు. నేడు సాయంత్రం 5 గంటలకు పాదయాత్ర కందుకూరు పట్టణానికి రానుంది. ఆ సందర్భంగా కందుకూరు అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. ప్రధాన వక్తలుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య ,నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు.

గాంధీ అడుగు జాడల్లో నడవాలి

జిల్లా వ్యాపితంగా జయంతి కార్యక్రమాలు

నెల్లూరు :దేశ ప్రజలకు మార్గనిర్దేశం చేసి, స్వాతంత్రం కోసం అహింసా మార్గం ద్వారా పోరాడి దేశానికి స్వాతంత్ర సము పార్జన చేసిన మహాత్మా గాంధీజీ అడుగు జాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు.జాతిపిత మాహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ ఎం హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ జాతిపిత మాహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ రోజు దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. డిఆర్‌డిఎ పిడి సాంబశివా రెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సదా రావు, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, ఖజానా శాఖ ఎటిఓ లోకేష్ బాబు, కలెక్టరేట్ పరిపాలనా అధికారి షఫీ మాలిక్ ఉన్నారు.

వైసిపి కార్యాలయంలో.. సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకొని భారతావని స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్ముడు గాంధీజీని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ఆర్‌సి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు.ఆయన మాట్లాడారు. దేశభక్తి,చిత్తశుద్ధి, నిజాయతీ, సేవా భావాలు అందరికీ ఆదర్శం కావాలని కోరారు.రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప కుమార్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో..

నెల్లూరు సిటీ : అహింస అనే ఆయుధంతో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన ఆదర్శనీయుడు బాబూజీ అని ఆయన అందరికీ ఆదర్శనీయుడని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రమేష్ రెడ్డిలు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అనురాధ, విజేత రెడ్డిలతో కలిసి వారు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబుతో నేను రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం వారు మాట్లాడారు.నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ధర్మవరం సుబ్బారావు,కంభం విజయరామిరెడ్డి, నేతలు శివప్రసాద్, బాలాజీ, తిరుమల నాయుడు, జహీర్, ప్రసాద్, జి నాగేంద్ర పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నగరపాలక సంస్థ అభివద్ధికి అధికారులు, సిబ్బంది తోడ్పడాలని మేయర్ శ్రీమతి స్రవంతి జయవర్ధన్, కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. సోమవారం గాంధీజీ 154వ జయంతి పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్పొరేటర్లు యాకసిరి వాసంతి, షేక్ సత్తార్ బాష, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో..

దేశ స్వాతంత్రం కోసం నీరా డంబర జీవితాన్ని గడుపుతూ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం జీవితాంతం అహింసా మార్గంలో పయనించిన వ్యక్తి మహాత్మా గాంధీ అని సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య అన్నారు. సోమవారం డైకాస్ రోడ్ సెంటర్లో మహాత్మా గాంధీ 164వ జయంతిని నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే ఖలీల్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌డి. రఫీఅహ్మద్ , ఆవాజ్ రూరల్ కార్యదర్శి ఎస్‌డి మీరా , ఎన్‌సిసి కాలనీ శాఖ కార్యదర్శి ఎస్.కె షానవ్వాస్ , మాజీ శాఖ కార్యదర్శి ఎం డి మీరా మొహిద్దిన్ ,సీనియర్ నాయకులు సిహెచ్ రమణయ్య ఎస్‌కె.రియాజ్, ఎండి అన్వర్, ఎస్.కె హుస్సేన్ పేరా, పెంచలయ్య, సిపిఎం, సిఐటియు, ఆవాజ్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరా భవన్‌లో

స్థానిక ఇందిరా భవనం లో గాంధీ జయంతి ,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ మహోన్నతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవూరు దేవ కుమార్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ బాబు, పిసిసి అధికార ప్రతినిధి రామకష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు తలారి బాల సుధాకర్, నెల్లూరు సిటీ అధ్యక్షులు ఉడత వెంకట్రావు, పిసిసి సెక్రటరీ నెత్రంబాక మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేటూరి శ్రీనివాసులు రెడ్డి, ఎపివైసి ప్రధాన కార్యదర్శిగణేష్ బాబు మాట్లాడారు.

ఎన్‌జిఒ భవన్‌లో :నగరంలోని ఎన్‌జిఓ భవన్‌లో మహాత్మా గాంధీ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఎన్‌జిఓ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఎపి ఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామిల అధ్యక్షతన నిర్వహించారు. మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎస్‌పి కార్యాలయంలో : దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గాన్ని ఎన్నుకొని బ్రిటీష్ వారికి ఎదురు నిలిచి పోరాటం చేసిన జాతి పిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాలు ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.


మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ఎన్‌సిసి యూనిట్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంఆర్‌ఒ కార్యాలయానికి వెళ్లి నివాళులర్పించారు. తమ కాలేజీ యూనిట్ బాపూజీ విగ్రహానికి పూలమాల సమర్పించి స్మరించుకోవడం మరో వినూత్న కార్యక్రమానికి తెర తీసినట్లుయిందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల స్ఫూర్తిని ఎన్‌సిసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ పర్యవేక్షకులు ఎస్.ఎన్. మీరావలి అభినందించారు. మూడేళ్ల స్థాపనలో ఫైరింగ్, మార్చ్ ఫాస్ట్, ఇతర పోటీలలో కాలేజీ ప్రతిష్టను పెంచడం ఊహాతీతమని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ హర్ష వ్యక్తం చేశారు. సీనియర్ కాడెట్స్ సునీల్,సతీష్, శ్రీనివాస్ జూనియర్స్ ఫకీరయ్య,లిఖిత్, నరేంద్ర పాల్గొన్నారు.

కందుకూరు :మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కందుకూరు పొట్టి శ్రీరాములు బజార్లో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరానికి అధ్యక్షులుగా నల్లమల్లి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజ ముఖ్యఅతిథిగా డాక్టర్ తన్నీరు మల్లికార్జున అతిథులుగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కొత్త వెంకటేశ్వర్లు, శరత్ బాబు, ఆత్మనంద స్వామీజీ ,వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చెక్కా వెంకట కేశవరావు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అతిథులు పూలమాలలు వేశారు. కందుకూరు రెడ్ క్రాస్ వారిచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

సాయం కోసం ఎదురుచూపు


చికిత్స పొందుతున్న చిన్నారి

ప్రజాశక్తి-మర్రిపాడు : రోడ్డు ప్రమాదానికి గురై, చావు బతుకుల మధ్య కొట్టుమిట్లాడుతున్న చిన్నారి చికిత్సకు ఆర్థికసాయమందించాలని తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. వివరాల మేరకు.. మండలంలోని పడమటినాయుడుపల్లి గ్రామానికి చెందిన రమేష్, రత్నమ్మల కుమార్తె బిందుశ్రీకి సెప్టెంబర్‌లో మైదుకూరు సమీపంలో జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. మెదడులో రక్తనాళాలు దెబ్బతిని నెల రోజులుగా అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది. నిరుపేదలైన తల్లిదండ్రులు ఇప్పటికే రూ.20లక్షలకుపైగా అప్పుచేసి వైద్యం చేయించినా కోలుకోలేదు. మళ్లీ ఇప్పుడు ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పడంతో ఆపరేషన్ చేయాలంటే దాదాపుగా రూ.12లక్షలకు పైగా ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు. వైద్యం చేయించడానికి డబ్బులు లేక తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి చిన్నారి ఆపరేషన్ కోసం ఆర్థికసాయం చేయాల్సిందిగా వేడుకుంటున్నారు. సహాయం కోసం కె.మదన్ ఫోన్‌పే నెంబర్ 7095656091కు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

సాగుభూమి కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని భూమిలేని నిరుపేదలు సాగు చేసుకోవడానికి భూమి కావాలని కోరుతూ వారి పరిధిలోని సచివాలయాల్లో మంగళవారం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ ఎంవి సుధాకర్ బాబు తెలిపారు. దరఖాస్తుదారులు పూర్తి ఆధారాలతో సచివాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న రైతులు కూడా దరఖాస్తు చేసుకోవాలని, మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

'స్వచ్ఛ భారత్'లో జడ్జీలు



ప్రజాశక్తి-కావలి : న్యాయస్థాన భవన సముదాయాల్లో సోమవారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కావలి న్యాయమూర్తులు పాల్గొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కావలి కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జీ ఎం.శోభ నేతృత్వంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మీ, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు జి.క్రిష్ణమోహన్, కె.సురేంద్ర రెడ్డి, ఐ.సాయి ప్రసాద్, ఎం.సురేష్, కె.బాలాజీ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు టైలరింగ్ శిక్షణ పొంది తద్వారా స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. శిక్షణ పొందిన పదిమంది పేదవారికి పది కుట్టు మిషన్లు వితరణ చేస్తానని ప్రకటించారు. ఆయన స్ఫూర్తితో కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి 5కుట్టుమిషన్లు, ఎ.వి.క్రుష్ణారావు ఒక కుట్టు మిషను, ప్రమోద్ ఒక కుట్టు మిషను వితరణ చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పందిటి కామరాజు, కలికి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ రెండు కార్యక్రమాలలో అధ్యక్షుడు ఆకుల రమణయ్యతోపాటు సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి సాయిరాంసింగ్, కోశాధికారి వెంకయ్య, ఉపాధ్యక్షుడు రఘురామయ్య, కాలేషా, ఆదిశేషులు, శారద, సుకన్య, జమున తదితర కార్యవర్గ సభ్యులు, అనేకమంది సభ్యులు పాల్గొన్నారు.

'సేవ్ జర్నలిజం డే' విజయవంతం


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఐజెయు ఆదేశాల మేరకు ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరులో సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుండి జర్నలిస్టులు ర్యాలీగా బయల్దేరి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గాంధీజీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు సోమ వెంకటసుబ్బయ్య మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రమణారెడ్డి, వేముల శ్రీనివాసులు, సుబ్బారావు, ఎమ్‌డి రహమత్ అలీ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-సీతారామపురం : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం జిల్లా జాయింట్ డైరెక్టర్ బృందం ఉదయగిరి ఎస్ఇబి అధికారులు సంయుక్తంగా దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఇబి ఎస్ఐ మురళీకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. సీతారామపురానికి చెందిన ఆదోని ఏడుకొండలు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో జిల్లా జెడి బృందంతో ప్రణాళిక ప్రకారం నిందితుడు మద్యం వికరిస్తున్న స్థావరంపై దాడి చేసినటు తెలిపారు. 155 మద్యం బాటిళ్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని నిండుతుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు.

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై వాసిలి గ్రామ సమీపంలో ఉన్న దాబాలో 8 మద్యం బాటిళ్లు విక్రయించేందుకు సిద్ధంగా ఉండడంతో ఆత్మకూర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ నయనతార తమ సిబ్బందితో కలిసి సోమవారం పట్టుకున్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వెంకట్, సురేష్ నిందితలను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

వైసిపిలోకి టిడిపి నేత మాధవరెడ్డి



ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని మానేగుంటపాడుకు చెందిన టిడిపి నేత పిన్నంరెడ్డి మాధవరెడ్డి తన అనుచరులతో వైసిపిలో చేరారు. ఈ మేరకు నార్తురాజుపాలెంలోని వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి సోమ వారం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, అడపాల మోహనకృష్ణ, కారంపూడి సుబ్బరామిరెడ్డి, బాలభాస్కర్ రెడ్డి, దువ్వూరు డి కాకి సుమన్, పి.సాయిమోహన్ రెడ్డి, ఎన్.శ్రీధర్ రెడ్డి, కే.శ్రీనివాసులు కొండా శ్రీనివాసులురెడ్డి, ఎన్.మాణిక్యరావు, ఎమ్‌డి.కరిముల్లా, తదితరులున్నారు.

పల్లిపాళెంలో క్షుద్రపూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దామరమడుగు పంచాయతీ పరిధిలోని దిగువ పల్లిపాళెంలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. పెన్నానది శ్మశానం పక్కన నదికి పోయే దారిలో మనిషి బొమ్మ వేసి శిలలు కొట్టి ముగ్గులు వేసి ఓ మహిళకి సంబంధించిన దుస్తులు, చెప్పులు, వెంట్రుకలు విడిచిపెట్టి అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేశారు. ఉదయాన్నే పెన్నా నది స్నానానికి వచ్చిన ప్రజలు ఆ దృశ్యాన్ని చూసి భయభ్రాంతులకు లోనయ్యారు.

పలుచోట్ల గాంధీజీకి నివాళులు

ప్రజాశక్తి-కావలి : రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రప్రథమ భారతీయ రెడ్ క్రాస్ వాలంటీర్ మహాత్మా గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, బుర్లా రఘుకుమార్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కె.హరినారపరెడ్డి, కె వి కృష్ణారెడ్డి, పి.లోకేశ్వరరెడ్డి, టి.నవీన్ కుమార్, జనార్ధన్ రెడ్డి, మధుసూర్య, సాయి కుమార్, జమున, బి ఎస్ ప్రసాద్, శేషమ్మ, మాధురి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ప్రతీ క్షణాన్ని మంచి విషయాలకు సద్వినియోగ పరచడమే గాంధీజీకి సరైన నివాళి అని విశ్రాంత జిల్లా జడ్జి, తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్ అధ్యక్షులు నేరెళ్ల మాల్యాద్రి పేర్కొన్నారు. స్వగ్రామానికి వచ్చిన ఆయన రెడ్‌క్రాస్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అయనతో జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింగంశెట్టి కోటేశ్వరరావు, విశ్రాంత విక్రమసింహ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ పి వెంకటరావు, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ ఎ వి హనుమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : పట్టణంలో పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గాంధీజీ 154వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

వైసిపి కార్యాలయంలో: స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ట్రంకు రోడ్డులోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో శ్రీపొట్టి శ్రీరాములు సేవాసమితి అధ్యక్షులు తిరివీధి ప్రసాద్, డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు, కనుమర్లపూడి వెంకట నారాయణ, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జగదీశ్వర రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, కామయ్య, షాహుల్ హమీద్, అమరా వేదగిరి సుబ్బా రాయుడు గుప్తాపాల్గొన్నారు. **బిజెపి ఆధ్వర్యంలో** : గాంధీ విగ్రహానికి బిజెపి నాయకులు కందుకూరి వెంకట సత్య నారాయణ, కె.బ్రహ్మానందం, పరుసు వెంకటేశ్వర్లు, మందకిరణ్, కుమార్, తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. **టిడిపి కార్యాలయంలో** గాంధీ జయంతి వేడుకలు పాల్గొన్న మాలేపాటి, కావ్యా కృష్ణరెడ్డి, గ్రంధి యానాది శెట్టి గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నివాళులుఅర్పించారు. తదనంతరం టిడిపి నిరసన దీక్షకు మద్దతుగా కావ్యక్రిష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు ద్రోనాదుల వాసంతి, పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, సీనియర్ మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు. **జనసేన ఆధ్వర్యంలో** : జనసేన కావలి నియోజకవర్గం తరుపున నాయకులు, జనసైనికులు ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ట్రంక్ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, యూత్ ఇన్‌ఛార్జి చంటి, కోఆర్డినేటర్ సుధీర్, రూరల్ ఇంఛార్జి వెంకటయ్య, మస్తాన్, చంటి, ఆలా శ్రీనాథ్, బెల్లంకొండ వేంకటటేశ్వర్లు, కృషయ్య, ప్రవీణ్, జాని, రాజా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలను సోమవారం ఎంఇఒ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఎంఇఒ సిహెచ్.వెంకటసుబ్బయ్య, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు మండల పరిధిలో సోమవారం గాంధీజీ జయంతి సందర్భంగా వైసిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, చెంతటి సీనివాసులు, మేడా శ్రీనివాసులు, మునిరాజా, చెంతటి కరుణాకర్, బత్తల సుధాకర్, షేక్ జంషీర్, పరిసినెటి రాజేష్, పొట్లూరు సుబ్రమణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గాంధీజీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.శ్రీదేవి, ఇఒపిఆర్‌డి కె.పెంచల వీరేంద్ర, ఎఇ పి.వెంకటేశ్వర్లు, దర్శిగుంట.శశిరేఖ, కార్యాలయ సిబ్బంది, వెంకయ్య పాల్గొన్నారు. బాపూజీ పార్కులోని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరు నగర పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.ఫణి కుమార్, ఎఇ టి.వినోద్ కుమార్, యాసీన్ పాల్గొన్నారు.

అల్లూరు 1వ సచివాలయంలో గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వరప్రసాద్, నాగేశ్వరరావు వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయంలో సోమవారం గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ, సిడిపిఒ, తహశీల్దార్, పంచాయతీ కార్యాలయాల్లో ఎంపిడిఒ దేవరకొండ ఈశ్వరమ్మ, వైసిపి మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ఫజిహా గాంధీజీకి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి మల్లికార్జున, ఎపిఒ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్, దాసరపల్లి సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుభాని, ఇత్తడి రమణయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎన్ ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వైసిపి కార్యాల యంలో కన్వీనర్ మద్దిపోయిన వీరరఘు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బోగోలు, విశ్వనాథ రావుపేట, ముంగుమూరు, నాగులవరం పంచాయతీల్లో సర్పంచులు పి.అనిత, గండూరి మంజుల, రాయి.సుప్రజ, రామారావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దారు ఎన్.మల్లికార్జున, ఎంపిడిఒ చేవూరి శ్రీదేవితో పాటు వరికుంటపాడు మండలంలోని 12 సచివాలయాల్లో జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ప్రజాశక్తి-జలదంకి : గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో సాకారం అయిందని మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. అన్నవరం సచివాలయం కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గుమ్మిడి మార్తమ్మ అధ్యక్షతన సోమవారం గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జె రేవతి, సచివాలయాల కన్వీనర్ దామెర్ల దేవదాసు, వైసిపి నాయకులు గుమ్మిడి రమేష్, వినుకొల్లు శ్రీనివాసులు, వట్టికాల మాలకొండయ్య, వట్టికాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ దామిశెట్టి.సుధీర్ నాయుడు, రచయిత నాగసూరి వేణుగోపాల్, రిటైర్డ్ ప్రొఫెసర్ శంకర్ చటర్జీ, నా బర్త్ డిడిఎం రవిసింగ్ గాంధీ విగ్రహానికి, పోణకా.కనకమ్మ విగ్రహాలకు ఖాదీ వస్త్రం, పూలమాల సమర్పించారు. కార్యక్రమంలో కో-కన్వీనర్ నెల్లూరు రవీందర్ రెడ్డి, ఆశ్రమ అడ్వైజర్ రెడ్‌క్రాస్ ఎంసి మెంబర్ గుణపాటి.ప్రసాద్ రెడ్డి, రెడ్‌క్రాస్ ఎంసి నెంబర్ నేతాజీ.సుబ్బారెడ్డి, బ్లడ్‌బ్యాంక్ కన్వీనర్ అజీబాబు, గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం.సుమంత్ రెడ్డి, గణేశం, దయాకర్‌రెడ్డి, గంపల.మంజుల గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్, ఎంఇఒ కార్యాలయాల్లో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఇఒ జానకి రామ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజ నారాయణ, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.ఐజాక్ ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళి అర్పించారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : స్థానిక భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో సోమవారం పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ జన్మదినం సందర్భంగా ఆదరణ కేంద్రంలోని అనాథలకు మాజీ మండల అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ యూత్ పేట శ్రీధర్, ప్రత్యూష, కృష్ణ, బంతోని, ఆదరణ కేంద్రంలోని అనాథలు, పసుపులేటి సుధాకర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఆదిశేషయ్యను కలిసిన నేతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అమెరికా పర్యటన అనంతరం నెలరోజుల తర్వాత స్వదేశానికి విచ్చేసిన మాజీ జెడ్‌పిటిసి జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్యను సోమవారం పలువురు నాయకులు అభిమానులు ఆయన ఇంటి వద్దకు చేరుకుని స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, యువ నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, మొలబంటి రాజశేఖర్, మహబూబ్ బాషా, కొండా స్వరూపారాణి, నాయకులు అంద్రా సుబ్బారెడ్డి, కొర్సిపాటి కిషోర్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ముతివర్, రిజ్వాన్ తదితరులు న్నారు.

కిర్మాణి సఫ్దర్ హుస్సేన్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి


డాక్టరేట్ అందుకుంటున్న కిర్మాణి సఫ్దర్ హుస్సేన్

కావలికి చెందిన కిర్మాణి సఫ్దర్ హుస్సేన్‌ను గౌరవ డాక్టరేట్ వరించింది. సామాజిక సేవా రంగంలో విశేషంగా సేవలు అందించిన హుస్సేన్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, హనుమకొండలోని హోటల్ శ్రేయలో జరిగిన ఓ కార్యక్రమంలో "నవనిర్మాణ ప్రజా సంక్షేమ సమితి" ఎన్.హుస్సేన్‌కు "గౌరవ డాక్టరేట్‌ను" ప్రదానం చేసి సత్కరించింది. లక్కావజ్జుల విజయసుబ్రహ్మణ్య సిద్ధాంతి ఐఎఎస్, విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు, నంది అవార్డు గ్రహీత డాక్టర్ చక్రధర్ సిద్ధాంతి ఈ అవార్డును హుస్సేన్‌కు ప్రదానం చేసి గౌరవించారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కిర్మాణి సఫ్దర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేటు తనలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. సామాజిక కార్యక్రమాలు అంటే తనకు చాలా మక్కువ అని చెప్పిన హుస్సేన్, ఈ సేవలను గుర్తించి తనను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన "నవనిర్మాణ ప్రజా సంక్షేమ సమితి" వారికి తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వివరించారు. సహకరించిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా సేవే పరమావిధిగా భావించి, తాను సామాజిక సేవకు అంకితం అవుతానని హుస్సేన్ ఉద్ఘాటించారు.

ఖైదీలు పరివర్తన చెందాలి

ప్రజాశక్తి-కావలి : కావలి సబ్‌జైల్, డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ జైలులో గాంధీ జయంతి సందర్భంగా "ఖైదీల సంక్షేమ దినోత్సవం"ను ఘనంగా నిర్వహించారు. మొదట గాంధీ ఫొటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబ్ జైల్ సూపరింటెండెంట్ కె.చిన్న సుబ్బయ్య, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడారు. జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- మున్సిపల్ వైస్ చైర్మన్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మందికి ఇలా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలు ప్రాణదాతలుగా మారుతారని మున్సిపల్ వైస్ చైర్మన్, అభిరామ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆత్మకూరులోని అభిరామ్ ఆసుపత్రిలో గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి, సిఐ జి.వేణు, ఎస్ఐ ముత్యాలరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తొలుత జాతిపిత గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి కోటారెడ్డి మాట్లాడుతూ అభిరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 18 సార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రెడ్‌క్రాస్ వారికి అనేక యూనిట్ల రక్తాన్ని అందించారని తెలిపారు. ఇలా స్వచ్ఛందంగా రక్తదానం చేసేవారిని ప్రోత్సహించేలా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న డాక్టర్ శ్రావణ్, కుమార్ వారి సిబ్బంది అభినందనీయులు అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేక పోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి స్వచ్ఛంద రక్తదానం చేయాలన్నారు. రక్తదానం వల్ల ఆరోగ్యానికి మంచిదే కానీ ఎటువంటి నష్టం ఉండదన్నారు. ఎంవిఐ రాములు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆసుపత్రులకు క్షతగాత్రులను తరలించిన సమయంలో ఎక్కువ రక్తం అవసరమవుతుందని, ఇలాంటి స్వచ్ఛంద రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తంతో వారికి ప్రాణదానం చేస్తారని తెలిపారు. యువత ఇలా రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా మారుతున్నారన్నారు. అభిరామ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ కెవి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 18 సార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం తప్పకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 86 మంది యువకులు రక్తదానం చేశారని, వారిందరిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస స్కూల్ రెస్పాండెంట్ 23వ వార్డ్ కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, దోర్నాధుల సురేష్ సొసైటీ చైర్మన్ సాధిక్ హుస్సేన్, స్రెడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న డిఎస్‌పి కోటారెడ్డి

ఐసియు వార్డు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

స్థానిక క్రిస్టియన్ పేట 5వ లైన్‌లోని "మాలిని దేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్"లో ఆపరేషన్ థియేటర్‌ను, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐ.సి.యు)లను కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. సెప్టెంబర్ 27న ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ఉన్నందున హాజరు కాలేదు. సోమవారం అయన కావలిలో ఉన్నందున హాస్పిటల్‌లో ప్రారంభం కాకా మిగిలిన 2 యూనిట్‌లను ప్రారంభించారు. హాస్పిటల్ నిర్వాహకులు గొట్టిపాటి కొండప నాయుడు, డాక్టర్లు బత్తిన నరేంద్రబాబు, జి.మాలినిదేవి, ఎంఎల్ఎకు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, కప్పి పూల బొకేలు అందజేసి, ఘనంగా సత్కరించారు. వైసిపి నాయకులు టి.ప్రభాకర చౌదరి, కనుమర్లపూడి వెంకట నారాయణ, కలికి శ్రీనివాసులురెడ్డి, పందిటి కామరాజు, జి.మధుసూదనరావు, రియాజ్, మస్తాన్, తదితరులున్నారు.


ఐసియును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

పలుచోట్ల టిడిపి రిలే దీక్షలు



ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో బాబు అక్రమ అరెస్టుపై మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షను మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచలబాబు యాదవ్, పలువురు నాయకులు మాట్లాడుతూ కక్షపూరితంగానే చంద్రబాబునాయుడును అరెస్టు చేశారని ఆరోపించారు. ముందుగా గాంధీజీ, ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు రియాజ్, బొజ్జ నరసింహులు వెంకటస్వామి ఎస్‌సిసెల్ నాయకులు నల్లిపోగు రాజా, టిడిపి మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : గాంధీజీ జయంతి సందర్భంగా టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ మండల కన్వీనర్ మార్నేని ఓంకారం ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఆ పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జేబులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఓంకారం మాట్లాడుతూ సిబిసిడి అధికార పార్టీ చేతిలో కీలుబొమ్మలా మారి నారా చంద్రబాబు నాయుడును ఏ ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టులు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తనకు అంటిన అవినీతి మరకలు అందరికీ అంటేవే ఎలా చేయాలని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యారా కృష్ణయ్య, ఫోలినేని చంద్రబాబు, చాగంటి కృష్ణ, మాజీ మండల కన్వీనర్ తలపనేని లక్ష్మీనారాయణ, పోలినేని రమేష్, గూడూరు సర్పంచ్ బద్దిపూడి మాచర్ల, మందపల్లి మాధవరావు, గూడూరు ఉప సర్పంచ్ మనీ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సంగం ఎన్‌టిఆర్ జంక్షన్ వద్ద టీడీపీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 రోజుల నుండి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బెయిలు మంజూరు చేయకుండా ఈ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు పేర్కొన్నారు. వైసిపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విధానాలను ఖండించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు శ్రీనివాస్ చౌదరి, శ్రీనివాస్ యాదవ్, ఎస్‌కె బాబు, కాకు వెంకటేశ్వర్లు యాదవ్, గణేష్ నాయుడు, శేషయ్య, ఉక్కాల శ్రీనివాసులు, శ్రీనివాస చౌదరి, శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : టిడిపి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై సత్యమేవ జయతే పేరుతో తలపెట్టిన నిరాహార దీక్షకు అల్లూరు కస్తూరిదేవి పార్కు వద్ద బీద గిరిధర్ గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించి నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం బాబుతో నేను అంటూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమని జగన్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం అని, ఏ పాటి అభివృద్ధి కూడా చేయని ప్రభుత్వం అని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాసులు, అరగల రమణయ్య, కృష్ణ చైతన్య, కావాలి జగన్, పురిణి శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారం గాంధీ జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జగన్‌మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఎప్పుడైనా న్యాయమే గెలుస్తుందని చంద్రబాబు నాయుడు నిరపరాధిగా విడుదలవుతారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయ భాస్కర్ రెడ్డి, చంద్ర వెంకటసుబ్బా నాయుడు, కౌన్సిలర్లు గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మద్దినేని నారాయణ, మీరా మొహిద్దీన్, తోడేటి వెంకటయ్య, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the III[rd] Addl. District Judge. Nellore
O.S.No. 82 / 2021

Pallikarana Tirumala Harini, W/o **B.Swaminathan,** D/o **Pallikarana Tirumala Narasimhan,** Rep. by her Reg, G.P.A. agent (Doc.No.315/BKIV/2010) **Pallikarana Tirumala Narasimhan,** Nellore. ... Plaintiff

Vs

1. Ganipineni Prasad Rao and 19 others ... Defendants

Notice

To,
D3. Mavilla Bhagyalakshmi, W/o **Balaji Rao,** resident of 2-124, Kummari Veedi, Nawabpeta, Nellore.
D5. Minna Saroja, W/o **Prabhakar,** resident of 17-1-405, Tipparajuvari Street, Nellore.
D12. K. Venkateswarlu, S/o **Venkata Krishnaiah,**
D13. K. Haragopal, S/o **Venkata Krishnaiah,**
D14. K. Prasanna, S/o **Venkata Krishnaiah,**
Defendants 12, 13 and 14 are resident of 2/124, Kummari Street, Nawabpet, Nellore.
D15. A.Bharathi, D/o **Radhakrishnaiah,** Resident of Haranadhapuram, Nellore City.
D16. A. Harshavardhan, S/o **Radhakrishnaiah,** Resident of Haranadhapuram, Nellore City.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది:17-10-2023** న వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సి.హెచ్.వెంకటేశ్వర రావు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్
నెల్లూరు, సెల్: **94401 34357**

I.A.NOTICE
IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATI
I.A.No. 1 of 2022
O.S.No. 10 of 2022

Gali Sathya Sravani .....Plaintiff
Vs.
1. 1. Gali Babu Naidu and another .....Defendants

To: Respondent no.2
Jonnalagadda Keerthi, W/o.Sri Harsha, residing at D.No.26-12-748, Bibi Nagar, Nellore Town, SPSR Nellore District.

Whereas the petitioner has filed petition in the above matter. If you have got any objection you may appear before this court at 10:30 am., on 18-10-2023 either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

M.RAVI KUMAR,
ADVOCATE, TIRUPATHI.

SUIT SUMMONS
IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATI
O.S.No. 10 of 2022

Gali Sathya Sravani .....Plaintiff
Vs.
1.Gali Babu Naidu and another ....Defendants

To: Defendant no.2:
Jonnalagadda Keerthi, W/o.Sri Harsha, residing at D.No.26-12-748, Bibi Nagar, Nellore Town, SPSR Nellore District.

Whereas the plaintiff has instituted a suit against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the date 18-10-2023 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined in your absence.

M.RAVI KUMAR,
ADVOCATE, TIRUPATHI.

పబ్లిక్ జనరల్ నోటీస్

నా క్లయింటు, కందుకూరు సబ్-డివిజన్, కందుకూరు మున్సిపాలిటీ, కందుకూరు పట్టణం నందలి కోటారెడ్డి నగర్ కాపురస్తురాలు **సయ్యద్ అన్వర్** గారి భార్య **షేక్ ఆయేషా** గారు నాకు ఇచ్చిన సూచనల మేరకు సమస్త ప్రజలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడం ఏమనగా, **తేది: 25-07-2022** వ సంవత్సరమున నా క్లయింటుకు తన భర్త సెటిల్‌మెంటు దస్తావేజు ద్వారా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రి.డి. కందుకూరు స.డి. కందుకూరు మున్సిపాలిటీ, కందుకూరు పట్టణ **సర్వే నెం.587 లో 30 గదుల విస్తీర్ణము** గల స్థలమును మరియు **సర్వే నెం.579/2 లో 196.18 చదరపు మీటర్ల విస్తీర్ణముగల స్థలమును** స్వాధీనం చేయడమైనది. అప్పటి నుండి నా క్లయింటు సదరు షెడ్యూలు ఆస్తులపై సర్వ హక్కులను పొందియున్నారు. ఇటీవల కొంత మంది నా క్లయింటుకు సంబంధించిన క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తులు కోర్టు కేసులో ఉన్నవని తప్పుడు ప్రచారం చేయుచున్నారు. కావున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటుకు సంబంధించిన క్రింది దాఖల ఆస్తులు ఎటువంటి కోర్టు కేసులలో లేవని తెలియజేయడమైనది.కావున నా క్లయింటుకు సంబంధించిన క్రింది షెడ్యూలు దాఖల ఆస్తులపై తప్పుడు ప్రచారం చేసే అట్టివారిపై నా క్లయింటు తీసుకొనబోవు సకల చట్టపరమైన, సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఈ పబ్లిక్ జనరల్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ఐటం నెం.1:- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రి.డి, కందుకూరు స.డి.కందుకూరు మున్సిపాలిటీ, కందుకూరు పట్టణ సర్వే నెంబరు.587 రుకు సరియగు కందుకూరు పట్టణం నందలి 11వ వార్డులోని డోర్ నెం.11-1-81, రుకు సమీపమున ఖాళీ స్థలమునకు **హద్దులు:- తూర్పు:**సయ్యద్ ఫజాస్ స్థలము, యీ దిశకొలత 64 అ॥, **దక్షణం:** మున్సిపాలిటీ రోడ్డు, యీ దిశకొలత 33 అ॥ 8 అం॥, **పడమర:** షేక్.కరిముల్లా స్థలము, యీ దిశకొలత 64 అ॥ 4 అం॥, **ఉత్తరం:** షేక్. నజీర్ అహ్మద్ గారి ప్రహరీ గోడ కొంత, షేక్. అమీర్‌జాన్ స్థలము, యీ దిశకొలత 33 అ॥ 8 అం॥,

ఐటం నెం.2:- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రి.డి, కందుకూరు స.డి.కందుకూరు మున్సిపాలిటీ, కందుకూరు పట్టణ సర్వే నెంబరు. 579/2 రుకు సరియగు కందుకూరు పట్టణం నందలి 11వ వార్డులోని డోర్ నెం.11-1-51, రుకు సమీపమున ఖాళీ స్థలమునకు **హద్దులు:- తూర్పు:** రాకపోకలకు గాను వదలియున్న 20 లిం॥ వెడల్పుగల రోడ్డు, యీ దిశకొలత 36 అ॥, **దక్షణం:** రాకపోకలకుగాను వదలియున్న 25 లిం॥ వెడల్పుగల రోడ్డు, యీ దిశకొలత 60అ॥, **పడమర:** కాకుమాని తిరుపతయ్య స్థలము, యీ దిశకొలత 34 అ॥, **ఉత్తరం:** సయ్యద్ ముజీద్ స్థలము, యీ దిశకొలత 60 అ॥ 2 అం॥, కావున గమనించగలరు.

కందుకూరు
తేది: 02-10-2023

షేక్. షంషుద్దీన్
న్యాయవాది, కందుకూరు